# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE (ECHO GROUP)

**India's National Spiritual Newspaper**

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXVII | YEAR OF OUR LORD JESUS CHRIST, SEPTEMBER 2022 | NO. 10


**పరిశుద్ధ గ్రంథము**
**దయతో ఈ వాక్యభాగమును**
**కంఠస్థము చేయండి**
**దేవుని స్తుతించుడి!**
**- సామెతలు 15 : 23 - 33**

23. సరిగా ప్రత్యుత్తరమిచ్చినవానికి దానివలన సంతోషము పుట్టును సమయోచితమైన మాట యెంత మనోహరము
24. క్రిందనున్న పాతాళమును తప్పించుకొనవలెనని బుద్ధిమంతుడు పరమునకు పోవు జీవమార్గమున నడుచుకొనును
25. గర్విష్ఠుల యిల్లు యెహోవా పెరికివేయును విధవరాలి పొలిమేరను ఆయన స్థాపించును.
26. దురాలోచనలు యెహోవాకు హేయములు దయగల మాటలు ఆయన దృష్టికి పవిత్రములు
27. లోభి తన యింటివారిని బాధపెట్టును లంచము నసహ్యించుకొనువాడు బ్రదుకును.
28. నీతిమంతుని మనస్సు యుక్తమైన ప్రత్యుత్తర మిచ్చుటకు ప్రయత్నించును భక్తిహీనుల నోరు చెడ్డమాటలు కుమ్మరించును
29. భక్తిహీనులకు యెహోవా దూరస్థుడు నీతిమంతుల ప్రార్థన ఆయన అంగీకరించును
30. కన్నుల ప్రకాశము చూచుట హృదయమునకు సంతోషకరము మంచి సమాచారము ఎముకలకు పుష్టి ఇచ్చును.
31. జీవార్థమైన ఉపదేశమును అంగీకరించువానికి జ్ఞానుల సహవాసము లభించును.
32. శిక్షనొంద నొల్లనివాడు తన ప్రాణమును తృణీకరించును గద్దింపును వినువాడు వివేకియగును.
33. యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట జ్ఞానాభ్యాసమునకు సాధనము ఘనతకు ముందు వినయముండును.

## GOD CAN RAISE YOU AND LIFT YOU!

# దేవుడు నిన్ను లేవనెత్తువాడు మరియు పైకెత్తువాడు!


Pr. S. Sam Selva Raj


ఆయన నేల నుండి దరిద్రులను లేవనెత్తువాడు పెంటకుప్ప మీద నుండి బీదలను పైకెత్తువాడు (కీర్తనలు 113 : 8).

## యెహోషువా ఎవరు?

మోషే మరణము తరువాత, అతని సేవకుడైన యెహోషువా అతని స్థానములో ఇశ్రాయేలీయులకు నాయకుడయ్యాడు. ......యెహోవా సేవకుడైన మోషే మృతినొందిన తరువాత, యెహోవా నూను కుమారుడును మోషే పరిచారకుడునైన యెహోషువకు ఈలాగు సెలవిచ్చెను.... (యెహోషువ 1:1). ఈ సంగతులు జరిగిన తరువాత నూను కుమారుడును యెహోవా దాసుడునైన యెహోషువ నూటపది సంవత్సరముల వయస్సుగలవాడై మృతి నొందెను. (యెహోషువ 24:29). మొదటి వచనము యెహోషువా మోషే పరిచారకుడని చివరి వచనము యెహోషువ యెహోవా దాసుడని తెలియజేస్తుంది.

ఆయన నేల నుండి దరిద్రులను లేవ నెత్తువాడు పెంటకుప్ప మీద నుండి బీదలను పైకెత్తువాడు (కీర్తనలు 113:8). ప్రభువు అణగద్రొక్క బడినవారిని, దరిద్రులను మరియు బీదలను లక్ష్యము చేయువాడు. మనిషి ఇంకొక మనిషికి పరిచారకుడు అగుటకు మరియు తరువాత తనకు దాసుడు అగుటకు దేవుడు అనుమతించాడు. యెహోషువ యొక్క నిజమైన పేరు హోషేయ మరియు మోషే అతనికి యెహోషువ అని పేరు పెట్టాడు. యెహోషువ అనగా ప్రభువు రక్షణ అని అర్థము. యెహోషువ జీవితము యొక్క గురి యేమిటనగా ప్రభువు వారికి ఇచ్చిన దేశమును స్వతంత్రించుకొనుట. 80 సంవత్సరముల వయస్సు కలిగిన మనిషిని దేవుడు హెచ్చించి అధికారమును అనుగ్రహించి పరలోకపు తాళపు చెవులను అనుగ్రహించాడు! యెహోషువ సంపన్న కుటుంబములో పుట్టలేదు అతడు ఐగుప్తులో దాసునికి జన్మించాడు.

మండుచున్న పొదలోనుండి దేవుడు మోషేను పేరుతో పిలిచాడు. సౌలు దమస్కు మార్గమున ఉన్నప్పుడు, సౌలా, సౌలా అనే స్వరమును విన్నాడు.. అయితే యెహోషువ పేరుచేత పిలువబడలేదు మరియు ఎటువంటి దర్శన మును లేక సూచనను చూడలేదు. అతడు వృద్ధుడైన మోషేకు పరిచారకుడయ్యాడు మరియు అతనిచేత ప్రభువైన దేవుని గురించి ఉపదేశమును పొందుకున్నాడు. వృద్ధుడి మాటలు వినుట వలన యెహోషువ దేవుని యొక్క శక్తిని పొందుకున్నాడు.

ప్రతి వ్యక్తి యొక్క పిలుపు వేరు వేరు అని మనము ఎరుగుదుము. ఎవరు ఇంకొకరికి ఎక్కువకాదు లేక తక్కువకాదు. మోషే నత్తిగా మాట్లాడువాడు, సకల విద్యలను నేర్చుకున్న వాడు. అతడు మండుచున్న పొదనుండి స్వరమును విను అవసరతను కలిగియుండెను! అరణ్యము మధ్యలో, పొద మండుచుండెను, అయితే అది కాలిపోలేదు.


...... తరువాయి భాగము 3వ పేజీలో

# ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## from your dearly beloved brother...





నీతిమంతులు ఖర్జూరవృక్షమువలె మొవ్వువేయుదురు
లెబానోను మీది దేవదారు వృక్షమువలె వారు
ఎదుగుదురు (కీర్తనలు ౯౨ : ౧౨).

**మా మిషన్ విధానము**

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.


**CHIEF EDITOR**
Angeline Selvakumari Henry, M.A., M.Ed.

**MANAGING EDITOR**
Pastor Alex Samson Sam, B.Th., M.Div.

**ADMINISTRATION**
Bro. N. Prakasam, M.A., General Manager

**EDITORIAL BOARD**
Sis. Jesy Veena Sam
Sis. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Rev. Dr. K.R. Rajasekaran
Dr. A. Richard Samuel, M.A., Ph.D.



**EDITOR, PUBLISHER & PRINTER**
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 95661 31858



**CORE LEADERS**
Bro. K. Puratchivendan
Bro. A. Edward Durai
Bro. A. Alvin
Bro. K. Abraham
Sis. Dhanalakshmi Chinnaiah



**E.mail ID**
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

**WEBSITES**
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com

**YOUTUBE CHANNEL**
Echo of His Call


ప్రభువునందు ప్రియులారా,

మన తండ్రియైన దేవుని నుండియు ప్రభువైన యేసుక్రీస్తునుండియు కృపయు సమాధానమును మీకు కలుగును గాక (ఫిలేమోను 1:3).

మీ ఆరోగ్యము మరియు ప్రభువునందు మీ సంతోషమునందు విశ్వసించుచు, మేము ప్రభువు మిమ్ములను ఆశీర్వదించి కాపాడాలని ప్రతిరోజు నిరంతరము ప్రార్థన చేయుచున్నాము. మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు అనగా మనకు ప్రతిఫలమును అనుగ్రహించుచు మన ప్రార్థనలకు జవాబును ఇచ్చు ప్రభువు మిమ్ములను నిశ్చయముగా ఆశీర్వదించును. ఆయన తన రెక్కలతో నిన్ను కప్పును (కీర్తనలు 91:4).


మీ కష్ట సమయములు గతించునంతవరకు ఆయన మిమ్ములను తన రెక్కలతో కాపాడును. కాబట్టి ధైర్యముగా ఉండుము మరియు భయపడవద్దు ముందుకు వెళ్లుము ఈ ఆపదలు తొలగిపోవువరకు నీ రెక్కల నీడను శరణుజొచ్చియున్నాను (కీర్తనలు 57:1). దేవుని బలమైన హస్తము మీకు తోడైయున్నది.

అనేకమైన అడ్డంకులు ఉన్నప్పటికి, మేము ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యల యొక్క ప్రతి విభాగమును క్రమబద్ధముగా నిర్వహించుచున్నాము. దేవుడు ప్రతి రోజు నూతన ఆత్మలను చేర్చుచున్నాడు. మరొకవైపు శత్రువు, ఆర్థిక ఇబ్బందులు మరియు వ్రాయలేనటువంటి ఇతర సమస్యలు మా బలమునకు మించి ఉండుటచేత మాకు అధికభారముగా ఉన్నది. దేవుని కృపచేత వీటినన్నిటిని జయించుటకు దేవుడు సహాయము చేశాడు అందును బట్టి ఆయనకు స్తోత్రము. మేము కూడ మీ స్వభావము వంటి నరులమే. మీ ఆసక్తికరమైన ప్రార్థనలలో మమ్ములను ఎత్తిపట్టుకొనుడి. మీ ప్రార్థనలు మరియు సహకారమును బట్టి మేము మీకు ఎంతగానో కృతజ్ఞులమై యున్నాము.



Rev. Dr. K.R. Rajasekaran

దేవుడు ఆశ్చర్యరీతిలో రెవరెండ్. డాక్టర్. కె. ఆర్. రాజశేఖరన్ మరియు డాక్టర్. ఎ. రిచార్డ్ సామ్యేల్ అను వీరిద్దరిని సరియైన సమయములో మాతో ఐక్యపరచాడు. దేవుడు దయాళుడు. దేవునికి స్తుతి మరియు మహిమ కలుగునుగాక! అభినందనలు! దేవుడు మా ప్రియమైన సహోదరులను ఆశీర్వదించును గాక!!



Dr. A Richard Samuel

54వ వార్షిక కన్వెన్షన్ మరియు నూతన సేవకుల ఆరంభము మా ప్రతిధ్వనించు పిలుపు ప్రధాన సంఘములో ఆగష్టు 6 మరియు 7వ తేదిన నిర్వహించబడ్డాయి. దేవుడు చెన్నై పట్టణములోని సీనియర్ పాస్టర్లలో ఒకరు మరియు మా సమీప స్నేహితుడైన పాస్టర్ యస్. అబ్రాహాముగారిని బలముగా ఉపయోగించుకున్నాడు. నా కుమార్తె ఏంజెలిన్ అతని వర్తమానమును తమిళము నుండి ఇంగ్లీషులోనికి అనువాదము చేసినది. సహోదరి రైమా గెత్సి అలెక్స్ శ్యాంసన్, సహోదరుడు. జె. సామ్యేల్ మరియు సహోదరి. యస్. కాంత అను వీరు ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలలో సంపూర్ణ సేవకులుగా అధికారపూర్వకముగా అంగీకరించబడ్డారు. మా ప్రియమైన మరియు గౌరవప్రదమైన సహోదరులు కె. పురాట్చివెంథాన్, ఎ. ఎడ్వర్డ్ దురైయ్. ఎ. ఆల్విన్, కె. అబ్రాహాము


Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) ◘ BIBLECOR - Postal Courses (3 languages) ◘ Online Courses ◘ Theological Correspondence Courses (2 languages) ◘ Church Planting ◘ Nehemiah Bible Colleges ◘ Gospel Printing Press ◘ Great Commission Partners ◘ St. Paul's Matriculation School ◘ Crusades ◘ Community Development

సహోదరి. ధనలక్ష్మి చిన్నయ్య అను వీరు మూడు సంవత్సరములకు గాను బోర్డు సభ్యులుగా ఆరంభమయ్యారు. దేవుడు మా పరిచర్యను భవిష్యత్తులో మరొక ఉన్నత స్థాయికి తీసుకొని వెళతాడని మేము నిశ్చయముగా విశ్వసించుచున్నాము. క్రీస్తు రెండవ రాకడ వరకు ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలను దేవుడు నడిపించి మరియు నిరంతరము కాపాడును గాక. మా బలమైన సహకారులైన ప్రతి ఒక్కరిని ప్రభువు సమృద్ధిగా ఆశీర్వదించునుగాక. కృతజ్ఞతలు చెల్లించుటలో మేము సంతోషించుచున్నాము మరియు గడచిన 53 సంవత్సరములలోని మా పరిచర్యలో మాతో ప్రయాణము చేసిన వారిని దేవుడు ఆశీర్వదించాలని మేము కోరుకొనుచున్నాము. మా మంచి స్నేహితులలో ఒకరైన సహోదరుడు. కెన్ తన ఈ-మెయిల్ నందు ఈ విధముగా ప్రకటించాడు, ప్రియమైన సహోదరుడవైన శ్యామ్, 54 సంవత్సరములు అంటే అది ఎంతో ఆశ్చర్యకరమైనది! అది మా హృదయములను తాకినది!! మన ప్రభువైన యేసుక్రీస్తుకు స్తుతి కలుగును గాక!!! పరిచర్య ప్రారంభమునుండి ఉన్నటువంటి మా భాగస్వాములు మరియు నూతనముగా చేరినవారిని మేము ఘనపరుచుచున్నాము. మన ప్రభువైన యేసుక్రీస్తు అను తన కుమారుని సహవాసమునకు మిమ్మును పిలిచిన దేవుడు నమ్మతగినవాడు (1 కొరింథీ... 1 : 9).

మేము మా బోర్డు సభ్యులలో ప్రతి ఒక్కరికి, సంఘ సభ్యులకు మరియు పరిచారకులకు, మాసపత్రిక చదువరులకు, ఉప సంపాదకులకు, ప్రార్థనా భాగస్వాములకు, విశ్వాస భాగస్వాములకు, జీవిత భాగస్వాములకు, చందా భాగస్వాములకు, సువార్త భాగస్వాములకు, మిషనరీలకు, శాఖ కాపరులకు, రాష్ట్ర కో- ఆర్డినేటర్లకు, అధ్యక్షులగు స్నేహితులకు, సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల ఉద్యోగస్థులకు, నెహెమ్యా బైబిల్ కళాశాల ఉద్యోగస్థులకు ఈ గొప్ప సందర్భమునందు కృతజ్ఞతాపూర్వకముగా శుభములు తెలియజేయుచున్నాము. 1969వ సంవత్సరమునుండి ఆయన మమ్ములను నడిపించిన మార్గములను గురించి మేము ఆలోచించినప్పుడు ప్రభువైన యేసుక్రీస్తునందు మా సంతోషము పొంగి పొర్లుచున్నది!

క్రీస్తుయేసునందు మీ సేవకులు,

**పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అలెక్స్ శ్యాంసన్ శ్యామ్**

(+91) 98412 71858 / 98410 71858, E.mail : samselvaraj333@gmail.com

1వ పేజి తరువాయి భాగము.

ఎవరు చుట్టు లేరు, అయినప్పటికి మోషే మోషే అను స్వరము అతనిని పిలిచినది! ఆ పరిస్థితిని ఎదుర్కొను ఏ మనిషియైనా భయపడతాడు. ఐగుప్తులోనుండి దాసత్వములో ఉన్న నా ప్రజలను బయటకు తీసుకొని రమ్మని దేవుడు మోషేను అడిగినట్లయితే, ఖచ్చితముగా అతడు దానిని అంగీకరించేవాడు కాదు. అతడు మొదట దేవుని యొక్క శక్తిని చూడ వలసిన అవసరతయై ఉన్నది.

అయితే యెహోషువా వేరే స్వభావమును కలిగియున్నాడు. అతని హృదయము దేవుని మాటను వినుటకు తెరువబడియున్నది. కాబట్టి, నేరుగా అతని స్థలములో యెహోషువాను అభిషేకించుమని మోషేను అడిగాడు.

మీరు అతని మాటకు లోబడినట్లయితే మీరు ఆయన ఆశీర్వాదములను ఆనందించగలరు. దేవుడు అన్నిటిని సరియైన సమయములో చేస్తాడు. ప్రతిది కూడ వేగముగా జరుగాలని మనము ఎదురుచూస్తాము. మన వేగము మరియు దేవుని సమయము ఒకదానితో ఒకటి అంగీకరించవు. దీని కారణముగా, అనేకమంది ప్రజల జీవితములలో, ఆలస్యము సంభవిస్తుంది, వారి విద్యలలో ఆలస్యము, పొందుటలో ఆలస్యము, వ్యాధులనుండి విడుదల, వారి వ్యక్తిగత జీవితములలో ఆశీర్వాదములు పొందుకొనుటలో ఆలస్యము అను మొదలగునవి. అటువంటి సంగతులు జరిగినప్పుడు, దాని అర్థము దేవుడు మనలను మరచిపోయాడు అని కాదు. బదులుగా, దేవుడు ఏదో ఒక గొప్ప దానిని చేయబోవుచున్నాడు. మనము ఆయన యొక్క బలమైన చేతిక్రింద మనలను మనము తగ్గించుకోవాలి. అప్పుడు దేవుడు మిమ్ములను ఆశీర్వదించును మీరు పోగొట్టుకొనిన ప్రతిదానిని తిరిగి పొందుకుంటారు- చివరికి మీ ఆరోగ్యము కూడ! మీ జీవితకాలము కూడ దేవునిచేత హెచ్చింపబడుతుంది.

దాసత్వమునుండి, పేదరికమునుండి మరియు కొరతనుండి దేవుడు మనిషిని లేవనెత్తినప్పుడు ఆయన అతనిని రాజులయెదుట నిలబెట్టును. యెహోషువా విజేతగా రూపాంతరము చెందాడు మరియు న్యాయాధిపతిగా అనేక సంవత్సరములు పరిపాలన చేశాడు.

## 1. అనుకూలమైన విశ్వాససహితమైన మాట

దేవుడు అసాధారణమైన కార్యమును జరిగించాలంటే, మనము ఖచ్చితముగా ఆయన మాటయందు మరియు ఆయన వాగ్దానములయందు విశ్వాసముంచాలి. మనము సంఖ్యాకాండము 13 మరియు 14 అధ్యాయములను చదివినప్పుడు, మోషే ఇశ్రాయేలీయులలోని 12



గోత్రములనుండి 12మంది గోత్రకర్తలను పంపినట్లుగా మనము కనుగొందము, వారిని కనాను దేశము మనము నివసించుటకు సరియైనదా కాదా అని చూచుటకు పంపించాడు. వారు తిరిగి వచ్చినప్పుడు, అక్కడ నివసించుచున్న ప్రజలు బలమైనవారుగా ఉన్నారు మరియు వారి ఆకారము చాల భీకరమైనదిగా ఉన్నది కాబట్టి అక్కడికి వెళ్లుట అనేది అసాధ్యమని చెప్పారు. యెహోషువా కూడ కనాను దేశమును చూచుటకు వెళ్లాడు. ఈ మనిషి కూడ అక్కడి ప్రజలు ఇశ్రాయేలీయుల కన్న ఎత్తుగా మరియు బలముగా ఉండుటను చూశారు. అయితే అతడు వాటికి ఎటువంటి ప్రాధాన్యతను ఇవ్వలేదు, అతడు తెలియజేసినదేమనగా,...... ఇశ్రాయేలీయుల సర్వసమాజముతో మేము సంచరించి చూచిన దేశము మిక్కిలి మంచి దేశము. యెహోవా మనయందు ఆనందించినయెడల ఆ దేశములో మనలను చేర్చి దానిని మన కిచ్చును, అది పాలు తేనెలు ప్రవహించు దేశము (సంఖ్యా.... 14:7,8). అతడు అనుకూలమైన నివేదికను ఇచ్చాడు.

మా అసలైన సంఘ భవనము పాతదిగా ఉన్నప్పుడు మరియు శిథిలమైన స్థితిలో ఉన్నప్పుడు, దానిని సరిచేయుటకు మా చేతులలో ఎటువంటి డబ్బు లేకుండెను. మా కార్యాలయమునకు స్థలము లేకుండెను మరియు ఆరాధనను నిర్వహించుట అనునది చాలా కష్టముగా ఉండెను. దేవుడు మా కొరకు ప్రతిదానిని చేయుటకు విశ్వసించాము. విశ్వాసము యొక్క అనుకూలమైన మాటలు వచ్చాయి. ఆరు నెలల కాలములో, సంఘ భవనము నిర్మించబడుతుంది, ముద్రణాయంత్రము పనిచేస్తుంది. భవనము అందమైనదిగా చేయబడుతుంది. మేము ఎటువంటి నిధులనైనా కలిగియుంటిమా? మాకు సహకరించుటకు ఎవరైనా వాగ్దానము చేశారా?

ఎవరైనా డబ్బులు ఇచ్చారా? ఎవరు ఇవ్వలేదు. అయితే మేము దేవుని వాగ్దాన ప్రకారము విశ్వాసము చేత పనిని ప్రారంభము చేశాము మరియు పని ముందుకు కొనసాగినది మరియు మా అవసరములు తీర్చబడ్డాయి. మేము నిర్ణయించుకొనిన ప్రకారముగానే భవనము సరియైన సమయములోనే కట్టబడినది. అందమైన ఎత్తైన భవనము మేము చూచుచుండగానే కట్టబడి నిలిచియున్నది! ప్రభువు నీకు సహాయము చేయును. మీ లోన్లు తుడిచి పెట్టబడతాయి, మీ కన్నీళ్లు అదృశ్యమగును, కష్ట సమయము గతించిపోవును, ప్రభువు దానిని చూచును.

## ౨. పరిచారకుడైన యెహొషువ

యెహొషువ మోషే యొక్క నమ్మకమైన పరిచారకుడు. ప్రభువు మిమ్మును ఖచ్చితముగా ఆశీర్వదించాలని కోరుకొనినట్లయితే, మీ మనస్సులో సేవచేయు కోరికను కలిగియుండాలి. అటువంటి ప్రజలు మాత్రమే ఉన్నత స్థానములకు హెచ్చింపబడతారు. దేశములోని గొప్ప నాయకులను మీరు చూచినప్పుడు, వారు ఆ స్థానమును చాలా సులువుగా పొందియున్నారని మీరు అనుకొనవచ్చును. అయితే వారి జీవితమును చాలా సమీపముగా చూచినట్లయితే, వారిలో అనేకులు ఎంతో త్యాగముతో ఆ స్థితిని సంపాదించియున్నారని మీరు గ్రహించుదురు. వారి త్యాగమును ఘనపరచి, దేవుడు వారిని లేవనెత్తాడు. దేవుడు తాను చెప్పుదానిని నెరవేర్చును. .... తండ్రియైన దావీదునకు మాట యిచ్చి, తానే స్వయముగా నెరవేర్చిన ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాకు స్తోత్రము కలుగును గాక (2వ దినవృత్తా.....6 :4).

.... మీలో ఎవడు ముఖ్యుడై యుండగోరునో వాడు మీ దాసుడై యుండవలెను ( మత్తయి 20 : 27). ఒక వ్యక్తి ప్రథముడుగా ఉండాలని కోరుకొనినట్లయితే, అతడు పరచర్య చేయువాడై యుండవలెను అప్పుడు దేవుడు అతనిని ఆశీర్వదించి అతనిని గొప్ప నాయకుడిగా చేయును.

1969వ సంవత్సరములో, నేను సహోదరులు. యస్. దేవదాసన్ క్రింద పనిచేయుచుంటిని. ఈయన వరుగైయిన్ థూథన్ అను తమిళ మాసపత్రికకు సంపాదకుడిగా ఉండేవాడు. నేను డ్యూటీలో ప్రవేశించిన తరువాత, కార్యాలయమును మరియు దానిలోపల ఉన్న టేబుల్స్‌ను శుభ్రము చేయు పనిని నాకు అప్పగించడము జరిగినది. ఎటువంటి ఆలస్యము లేకుండ, నేను సంతోషముగా పనిని అంగీకరించాను. అంతేకాకుండ కార్యాలయము యొక్క నేలను కూడ నేను శుభ్రము చేశాను. దినములు గడిచాయి- నెలలు గడిచాయి- సంవత్సరములు గడిచాయి- నా పనిని నేను కొనసాగించాను. ఒకరోజు సంపాదకుడు తన బాధ్యతలన్నిటిని నాకు అప్పగించాడు మరియు తన కార్యాలయము యొక్క తాళపు చెవిని నాకు అప్పగించి ఈ విధముగా చెప్పాడు, దేవుని ఆత్మ నీ మీద ఉన్నది, నీవు మాత్రమే అన్ని విషయములలో వివేకము గలవాడవు. దేవుడు సంపాదకుడితో మాట్లాడి నా స్థానమును లేవనెత్తాడు. అతని అభిషేకము మరియు ప్రేమ నా మీదికి వచ్చినది మరియు నేను దేవుని సేవకుడను అయ్యాను. మనము సేవచేయు ఆత్మతో నింపబడియుండాలి.

ఈ రోజులలో, అనేకులు గొప్ప ప్రసంగీకులుగా మరియు నాయకులుగా ఉండుటకు ముందుకు వచ్చారు. అయితే వారు ఒక మంచి దైవ సేవకుని క్రింద శిక్షణను పొందుకోవడానికి ఇష్టపడటము లేదు అనగా పరిపూర్ణమైన ఆత్మ సంబంధమైన జీవితము జీవించుచున్న వ్యక్తి క్రింద శిక్షణను పొందుకోవడానికి ఇష్టపడటము లేదు. ఆత్మ సంబంధమైన జీవితములో నిజముగా నిజమైన స్థానములను చూడకుండానే, అనేకులు రెవరెండ్, డాక్టర్, బిషప్, పాస్టర్, వరము కలిగిన దైవజనులుగా, అంతర్జాతీయ ప్రసంగీకులుగా పిలువబడుటకు కోరుకొనుచున్నారు. అటువంటి ప్రజలు త్వరగా ఏదో ఒకవిధమైన శోధన, కష్టములు లేక బాధలో చిక్కుకొని వారి ఆత్మీయతను కాపాడుకుంటారు. ప్రతి ఒక్కరు పరిశుద్ధుడైన మరియు ఆత్మీయుడైన దేవుని సేవకుడి క్రింద నేర్చుకొని అతని యొక్క మంచి గుణమును, అలవాట్లను మరియు దేవుని స్వభావమును గమనించి ఆ మంచి గుణములను అనుసరించవలసియున్నది.

నేను ప్రభువు యొక్క పరిచర్యలో, కీర్తిశేషులైన పాస్టర్ యస్. దేవదాసన్ (వరుగైయిన్ థూథన్) నుండి మూడు మంచి గుణములను నేర్చుకున్నాను.

### (ఎ) క్రమశిక్షణ

ప్రాధాన్యత అను సూత్రము క్రింద సరియైన సమయములో ఏ పనైనా చేయబడాలి.

...... తరువాయి భాగము 6వ పేజిలో


नहेम्याह बाइबल कॉलेज
रेसिडेन्शल कॉलेज, चेन्नई।

ECHO OF HIS CALL 1969-2019 (ECHO GROUP)

माध्यम: हिन्दी

सदस्यता के लिए पंजीकृत उम्मीदवार - ATA

Regd. Candidate for Membership ATA NEHEMIAH BIBLE COLLEGE CHENNAI ECHO OF HIS CALL ★ Estd.: 1969

सुविख्यात अंतर्राष्ट्रीय मसीही अगुवे तथा पिछले 53 वर्षों से सेवारत वरिष्ठ पासवान

सर्टिफिकेट इन थियोलॉजी – 1 साल
डिप्लोमा ऑफ थियोलॉजी – 2 साल

योग्यता 10 वी या अधिक
जल्दी करें!

Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org
★ ऑनलाइन कक्षाएं उपलब्ध हैं ★

GREAT COMMISSION PARTNERS

ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు



భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

సెప్టెంబర్ 19 2022 నుండి అక్టోబర్ 18 2022 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## దేవుడు తన పనిలో ఉన్నాడు!

### స్తుతించుట కొరకు విషయాలు

**సెప్టెంబర్ 19 :** 1969వ సంవత్సరము నుండి మాసపత్రిక పరిచర్యయందు మా సమర్పణను దేవుడు ఆశీర్వదించాడు

**సెప్టెంబర్ 20:** మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాలకు నూతన విధ్యార్థులను అనుగ్రహించినందుకు దేవుని స్తుతించుడి.

**సెప్టెంబర్ 21:** మా ముద్రణాయంత్రములో 16 భాషలలో మా మాసపత్రికను ముద్రించి మరియు ప్రచురణ చేయుటకు మరియు మిషన్ ఫీల్డులకు పంపించుటకు సహాయము చేసినందుకు దేవుని స్తుతించుడి.

**సెప్టెంబర్ 22 :** మా పనివారి యొక్క కుటుంబములపై ఆయన ఆశీర్వాదములు కుమ్మరించినందుకు దేవుని స్తుతించుడి.

**సెప్టెంబర్ 23 :** మా ప్రార్థన భాగస్వాములు, చందా భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు, సువార్త భాగస్వాములు మరియు వారి కుటుంబములను దేవుడు ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి.

**సెప్టెంబర్ 24 :** మా బైబిల్ కరస్పాండెన్స్ కోర్సు మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సుల అభివృద్ధిని బట్టి దేవుని స్తుతించుడి.

**సెప్టెంబర్ 25 :** మా ఉపసంపాదకులు మరియు వారి కుటుంబముల మీద దేవుని ఆశీర్వాదమును బట్టి ఆయనను స్తుతించుడి.

**సెప్టెంబర్ 26 :** మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘములు మరియు విశ్వాసములను బట్టి దేవుని స్తుతించుడి.

**సెప్టెంబర్ 27 :** రెవరెండ్. డాక్టర్. కె. ఆర్. రాజశేఖరన్ అను నూతన ఉపసంపాదకుడిని మా ప్రచురణ పరిచర్యకు అందించినందుకు దేవుని స్తుతించుడి.

**సెప్టెంబర్ 28 :** మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు ఇతర ఉద్యోగ సిబ్బందిని బట్టి దేవుని స్తుతించుడి.

**సెప్టెంబర్ 29 :** మా ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యల సిబ్బంది మరియు వారి కుటుంబ-ములను బట్టి దేవుని స్తుతించుడి.

**సెప్టెంబర్ 30 :** జూలై నెలలో మా అవసరతలను తీర్చినందుకు దేవుని స్తుతించుడి.

**అక్టోబర్ 01 :** వేదాంత సదస్సులను క్రమముగా నిర్వహించుటకు మాకు సహకరించిన దేవుని స్తుతించుడి.

**అక్టోబర్ 02 :** పలురకములైన పరిచర్యల ద్వార సువార్తను ప్రకటించుటకు సమర్పణ కలిగిన మా సీనియర్ కాపరిని బట్టి దేవుని స్తుతించుడి.

**అక్టోబర్ 03 :** మా సంఘములో నూతన విశ్వాసులను చేర్చినందుకై దేవుని స్తుతించుడి.

### ప్రార్థించుటకొరకు విషయాలు

**అక్టోబర్ 04 :** దేవుని పట్ల అన్ని దేశాలలోని విశ్వాసులు యథార్థత కలిగియుండునట్లు ప్రార్థించుము

**అక్టోబర్ 05 :** మా సంస్థ, మా సిబ్బంది మరియు వారి కుటుంబములపై ఆశీర్వాదములు కుమ్మరించబడునట్లు ప్రార్థించుము.

**అక్టోబర్ 06 :** మా సీనియర్ పాస్టర్ తన జీవిత చరిత్రను వ్రాస్తుండగా దేవుడు తన ఉత్తమమైన సహకారమును అందించి నడిపించులాగున ప్రార్థన చేయుడి.

**అక్టోబర్ 07 :** అన్ని దేశాలు మరియు అన్ని విశ్వాసముల మధ్య ఐక్యత ఉండునట్లు ప్రార్థన చేయుము.

**అక్టోబర్ 08 :** మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల ( గ్రామ ఉన్నత పాఠశాల)కు నూతన విధ్యార్థులను దేవుడు అనుగ్రహించులాగున ప్రార్థించుడి.

**అక్టోబర్ 09 :** మా భాగస్వాములు మరియు రాష్ట్ర కో- ఆర్డినేటర్లు మరియు వారి కుటుంబ-ముల కొరకు ప్రార్థన చేయుము.

**అక్టోబర్ 10 :** మా సువార్త ముద్రణా యంత్రమును దేవుడు ఆశీర్వదించునట్లు ప్రార్థించుము.

**అక్టోబర్ 11 :** ప్రపంచమంతట ఉన్న ప్రజలందరి క్షేమము కొరకు ప్రార్థించుము.

**అక్టోబర్ 12 :** ఈ నెలలో దేవుడు అవసరతలను తీర్చునట్లు ప్రార్థించుము.

**అక్టోబర్ 13 :** మద్యమునకు బానిసైన ప్రతి వ్యక్తి మరియు కీడు చేయువాడు మారుమనస్సు పొందులాగున ప్రార్థించుము.

**అక్టోబర్ 14 :** ప్రపంచములోని పిల్లలు మరియు స్త్రీలందరి క్షేమము కొరకై ప్రార్థించుము.

**అక్టోబర్ 15 :** భూమిమీద తన రాజ్యమును కట్టుటకు చక్కని దర్శనములను అనుగ్రహించునట్లు ప్రార్థించుము.

**అక్టోబర్ 16 :** ప్రతిధ్వనించు పిలుపు యొక్క ఔట్‌రీచ్ పరిచర్యలు మరియు యౌవనస్థుల కొరకు ప్రార్థనచేయుము.

**అక్టోబర్ 17 :** భారతదేశములోని సువార్త అందని ప్రదేశములను సువార్త ద్వార ప్రవేశించుటకు దేవుడు మమ్ములను బలపరచునట్లు ప్రార్థించుము.

**అక్టోబర్ 18 :** మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అతని కుటుంబము యొక్క చక్కని ఆరోగ్యము కొరకు ప్రార్థన చేయుము.

4వ పేజి తరువాయి భాగము..

మా విధులను చేయుటకు వెళ్లు ప్రతిసారి, ప్రకృతినుండి వర్షము లేక గాలి మరియు ట్రాఫిక్ అంతరాయము అను మొదలగు ఆటంకములు ఎదురగును అని మేము వీటిని మనస్సులో ఉంచుకొని వీటికొరకు కొంత సమయమును ప్రత్యేకముగా ఉంచుకొని త్వరగా ప్రారంభము అయ్యేవారము. మేము పనిచేసే స్థలమునకు లేక సంఘమునకు ఎప్పుడు ఆలస్యముగా వెళ్లలేదు. మేము ఆలస్యమైనట్లయితే, మేము ఖచ్చితముగా ఓటములను ఎదుర్కొనవలసియుండెను.

**(బి) బాధ్యత**

ప్రతి చిన్న పనినికూడ బాధ్యత అను ఇంద్రియ జ్ఞానముతో కొనసాగించవలయును. దేనినైనా పరిపూర్ణముగా చేయాలి. తమిళ సామెత ప్రకారము, బాధ్యతగల స్థానములను కలిగియున్న ప్రజలు వారిమీద ఆధారపడి జీవించుచున్న వారి అక్కఱలను మనస్సులో ఉంచుకోవాలి. ఇది లోకోక్తి

(1). మనము ఏమి చేసినను, మనము మన సంపూర్ణ జ్ఞానమును మరియు వివేకమును ఉపయోగించాలి.

(2). ప్రతిదానిని మనము మన సమర్థతను మరియు జ్ఞానము మరియు దేవుని భయమును ఉపయోగించి విశ్వాసముతో చేయవలెను.

ఉదాహరణకు, వారు ఏమి చేశారో పరీక్షించుకొనే అలవాటును కొందరు కలిగి యుండలేదు. వారు వారి పనిని గురించి ఏ మాత్రము ఆలోచించనివారు. ఈ ప్రజలు ఆలోచించునదేమనగా, నాపైన ఉన్నవారు నా పొరపాట్లను కనుగొనే నైపుణ్యమును చాలినంతగా కలిగియున్నట్లయితే, నేను వాటిని తరువాత సరిచేసుకుంటాను. ఇది ప్రమాదకరమైన ఆలోచన విధానము. ప్రతిదానిని సరిగ్గా చేయుటకు మనము మనస్సాక్షిని కలిగియున్నాము. ఏదైనా పొరపాటు జరిగినట్లయితే మనము దానిని గురించి సిగ్గుపడాలి మరియు అటువంటివి మరల జరుగవని హామీ ఇవ్వాలి.

**(సి). పాలుపంపులు పొందుట**

వ్యక్తిగతముగా పాలుపంపులు పొందుచు ప్రతి పనిని చేయవలసిన వారమైయున్నాము. ఇది నా పని కాదు, ఇది నా వ్యక్తి గత ఆస్థి కాదు, ఈ పనిలో లాభము లేక నష్టము విషయములో నేను ఎంతమాత్రము బాధ్యుడను కాను అని మీరు ఆలోచించినట్లయితే, మీరు ఖచ్చితముగా విఫలత చెందుదురు.

మీరు సంస్థలో శుభ్రము చేయువారు అయి ఉండవచ్చును లేక ఒక ఉన్నత స్థానమును కలిగిన వ్యక్తియై ఉండవచ్చును. నామమాత్రముగా పనులను చేయకుండ, మీకు ఇవ్వబడిన పనిపట్ల ఆసక్తిని కనబరచి మీ పూర్ణ మనస్సుతో మరియు పూర్ణ హృదయముతో మీరు పాలుపంపులు పొందుచు దానిని చేయుము. అప్పుడు మీరు మీ జీవితములో ఉన్నత స్థానమునకు లేవనెత్తబడుదురు.

పెద్దలనుండి నేర్చుకోవడానికి ఎల్లప్పుడు సిద్ధముగా ఉండుట మంచిది.

## 3. యెహోషువా, అధికారముచేత బంధించబడ్డాడు

అమాలేకీయులు వచ్చి రెఫీదీములో ఇశ్రాయేలీయులతో యుద్ధము చేశాడు ( నిర్గమ...17 : 8). మోషే యెహోషువాతో- నీవు కొంతమందిని తీసుకొని అమాలేకుతో యుద్ధము చేయుమని చెప్పాడు. యెహోషువా వెంటనే యుద్ధరంగములో ప్రవేశించి మోషే యొక్క ఆజ్ఞకు లోబడ్డాడు. దేవునికి లేక వారిపైన ఉన్నవారికి లోబడనివారు అనేకులు ఉన్నారు! దేవునికి మరియు వారిపైన ఉన్న పెద్దలకు ఎవరైతే లోబడతారో, వారు మాత్రమే మంచి నాయకులు అగుదురు మరియు అధికారమును కొనసాగించురు. యెహోషువా అధికారమును గౌరవించాడు. యుద్ధమునకు వెళ్లుమని మోషే యెహోషువాకు చెప్పినప్పుడు, అతడు వెంటనే యుద్ధ రంగమునకు వెళ్లాడు. సైనికుడిగా వెళ్లుటకు నేను శిక్షణ తీసుకొనలేదని ఇవ్వబడిన ఆ పని నుండి తప్పించుకొనుటకు ప్రయత్నము చేయలేదు. వెంటనే అతడు లోబడ్డాడు.

## 4. యెహోషువా ప్రత్యక్షగుడారములో పరిచర్య చేశాడు

యెహోషువా ఒక మంచి నాయకుడు. ప్రభువుచేత ప్రేమించబడిన మనిషి. యెహోషువ ప్రత్యక్ష గుడారమును ( దేవుని మందిరము) ప్రేమించాడు. అతడు ప్రత్యక్షపు గుడారములో నివసించాడు. ...నూను కుమారుడునైన యెహోషువ అను యౌవనస్థుడు గుడారములో నుండి వెలుపలికి రాలేదు ( నిర్గమ....33 : 11). సంఘమును మరియు దానియొక్క పలు పరిచర్యలను ప్రేమించువారిని దేవుడు హెచ్చించును ప్రజలు ఖచ్చితముగా సంఘముగా కూడుకోవాలని నాయకులు గట్టిగా అడుగాలి.


# నెహెమ్యా బైబిల్ రెసిడెన్షియల్ కళాశాల, చెన్నై.

Chepauk & Santhoshapuram, Chennai.

మీడియమ్: హింది

సభ్యత్వముకొరకు రిజిస్టర్ చేసుకొన్న క్యాండిడేట్ ఏసియా థియాలజికల్ అసోసియేషన్ (ATA)
గడచిన 53 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు
అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది

**సర్టిఫికేట్ ఇన్ థియాలజీ : ఒక సంవత్సరము**

**సర్టిఫికేట్ ఇన్ థియాలజీ : రెండు సంవత్సరములు**

అర్హత: 10వ తరగతి మరియు దానిపైన
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!

**Contact : The Chairman, Nehemiah Bible College.**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, BELLS ROAD, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## ప్రధాన కార్యాలయములోని మా పరిచర్యల కొరకు దయచేసి ప్రార్థించుము

1. ప్రార్థన కార్యక్రమము : 24 గంటలు
2. బైబిల్ కోర్- బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులు : ఇంగ్లీషు, తమిళ్ మరియు హింది
3. ప్రతిధ్వనించు పిలుపు : మాస పత్రికలు
   ఇంగ్లీషు, తమిళ్, మళయాళమ్, తెలుగు, హింది, కన్నడ, మరాఠి, గుజరాతి, బెంగాలి, ఒడియా, నేపాలి, అస్సామెసె, పంజాబి, ఉర్దు, సిన్హల మరియు ఆఫ్రికన్
4. నెహెమ్యా బైబిల్ కళాశాలలు ( రెండు కేంద్రాలు) ( సాయంకాల మరియు రెసిడెన్షియల్)
5. వేదాంత కరస్పాండెన్స్ కోర్సులు : ఇంగ్లీషు మరియు తమిళము
6. సువార్త భాగస్వాములు (పాస్టర్ల నెట్‌వర్క్)
7. శిక్షణ కార్యక్రమములు
8. క్రూసేడులు
9. సాహిత్యమును పంచుట మరియు దానిని కొనసాగించుట
10. సువార్త ముద్రణా యంత్రము : ప్రచురణలు
11. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల : గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల
12. సండేస్కూల్స్ : ఆదివారము ఉదయము 8:30 నుండి సాయంకాలము 4 వరకు
13. తమిళ కార్యక్రమములు : ఆదివారము ఉదయము 8 నుండి 10 వరకు
14. హిందీ కార్యక్రమములు : ఆదివారము సాయంకాలము 4 గంటలకు
15. తెలుగు కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 5 గంటలకు
16. ఇంగ్లీషు మరియు తమిళ కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 6 గంటలకు
17. పాస్టర్ల కౌన్సిలింగ్ : ఆదివారము సాయంకాలము 4 గంటలకు
18. స్త్రీల ప్రార్థన : బుధవారము సాయంకాలము 5:30 గంటలకు
19. వారపు మధ్యలో బైబిల్ అధ్యయనము : బుధవారము సాయంకాలము 6:30 గంటలకు
20. పురుషుల ప్రార్థన : శుక్రవారము సాయంకాలము 7 గంటలకు
21. శిష్యత్వపు సమావేశము : శనివారము సాయంకాలము 6 గంటలకు

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్‌కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద వేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. "ECHO OF HIS CALL EDUCATIONAL TRUST" అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి

# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## నా యౌవనము యొక్క మరొక వైపు.

## The other side of my youth!

నా హృదయము దేవునితో అతి సమీపముగా ఉండెను మరియు ఆయన రాజ్యము యొక్క సంగతలు నా నోటిలోనే ఉండెను. దేవుని భయము అనేది నా శ్వాసగా మరియు ప్రభువు దృష్టిలో పరిశుద్ధత అనేది నా జీవితము యొక్క ముఖ్య భాగమై యుండెను. నా హృదయములో ఆయన ఉద్దేశమును మరియు ఆయన శ్రద్ధను నేను పోగొట్టుకోకుండ, దేవుడు నన్ను నడిపించాడు. నా మనస్సు దేవుని విషయాలలో చాలా చురుకుగా ఉండెను మరియు లోక విషయములలో చాలా మందముగా ఉండెను. నా ప్రార్థన జీవితము చాలా ఆసక్తికరముగా ఉండెను. వీటన్నిటికి మించి, నా జీవితములోని ప్రతి నిమిషమును నేను ఒక గొప్ప ఆశీర్వాదముగా మరియు ఘనతగా ఎంచుకున్నాను.

దేవుని కొరకు ఏదో ఒకటి ధృఢమైనదానిని సాధించాలనే నా అంతరంగ కోరిక నా స్వంత కోరికలను నాశనము చేసి నాలో ఒక నూతన వ్యక్తిని రూపొందించుచున్నట్లుగా నేను స్పష్టముగా అర్థము చేసుకోగలిగాను. నేను ఒక నిర్ధిష్టమైన మరియు ఆత్మ నిగ్రహత కలిగిన నడిపింపును కలిగియుంటిని. దీనిని లోకము అర్థము చేసుకొనలేకుండెను.

యేసుక్రీస్తును గురించిన సువార్తను ఇతరులకు ప్రకటించాలి అను నా కోరిక నాలో ఎల్లప్పుడు మండుచు ఉండెను. కాబట్టి నా వంటి మనస్సు కలిగిన స్నేహితులు నెల్లారైకోనమ్ గ్రామములో ఉన్నటువంటి సి.యస్.ఐ సంఘ సహోదరులైన



Bro. Wesley Devadasan
(Herald of His Coming)



Rev. John Rosh Kamalam
(Presbyter, Church of South India)



Rev. J. Jeyachandran
(Presbyter, Assembly of God)



Bro. David Reginald
(Lay Preacher)

యేసుక్రీస్తును గురించిన సువార్తను ఇతరులకు ప్రకటించాలి అను నా కోరిక నాలో ఎల్లప్పుడు మండుచు ఉండెను. కాబట్టి నా వంటి మనస్సు కలిగిన స్నేహితులు నెల్లారైకోనమ్ గ్రామములో ఉన్నటువంటి సి.యస్.ఐ సంఘ సహోదరులైన యస్. అబ్రాహాము, జె. ఆల్బర్ట్ దేవదాసు, పి. సామ్‌రాజ్, వై. తంగమణి, యస్. పౌలుస్, జె. జార్జి రాబిన్సన్, యస్. బెన్సన్ జేసుదాసు, సహోదరీమణులు డి. బేబి సుశీల మరియు జె. కనాగమ్మర్ అను వీరందరు నాతో కలిశారు. 1969 ఆగష్టు 10వ తేదిన, దేవుని కృపచేత గుడ్‌న్యూస్ ప్రేయర్ బ్యాండ్ అనునది జన్మించినది. మేము ప్రార్థనా కూటములను మరియు సువార్త కూటములను సంఘములలో నిర్వహించేవారము. మా ప్రయాస ఫలితముగా, అనేకమంది రక్షింపబడ్డారు మరియు పరిచర్యలో ప్రవేశించారు. ఈ సమయములో, సహోదరులు. జి. జెయానంద పాల్‌మోని, ఎ. సెల్వరాజ్, వెస్లీ దేవదాసన్, జాన్ రోస్ కమలమ్ మరియు జె. జయచంద్రన్ అను వీరందరు పరిచర్యలో నాతో పాలుపంపులు పొందుకొనుటకు ముందుకు వచ్చారు. నేను హార్మోనియమును వాయించేవాడిని, వెస్లీ దేవదాసన్ గిటారిస్టుగా ఉండేవాడు, డేవిడ్ రెగినాల్డ్ మరియు జాన్ రోష్ కమలమ్ అను వీరు వయోలనిస్టులుగా ఉండేవారు మరియు పి. శ్యామ్‌రాజ్ బొంగోస్‌ను వాయించేవాడు. మా సువార్త టీమ్ సంగీత సాధనములతో ప్రజలను మా మీటింగ్సుకు ఆకర్షించేది. మధురమైన పాటలతో మేము ఉచితముగా ప్రజలకు సువార్తను ప్రకటించేవారము.

గ్రామ సంఘములో కాకుండ, మేము ఇతర స్థలములలో అనగా థుక్కలే, నెయ్యూరు, ఉడయార్విల్లయి, కొలాచ్చల్, కరుంగల్, కుజిథురై, మార్థాండమ్, కడమలైకుంద్రు, నాగర్‌కోయిల్, మూవత్రుముగమ్, పల్లియాడి, పెచిపరై, కొథాయర్, కన్యాకుమారి, ముత్తమ్ అను స్థలములలో సువార్త సభలను నిర్వహించాము.

అనేకులు యౌవనులు, పెద్దలు మరియు పిల్లలు వారి జీవితములను క్రీస్తుకు అప్పగించారు. ప్రత్యేకముగా యౌవనులు వారి పాపమార్గములనుండి మారుమనస్సు పొంది దేవుని వైపునకు తిరిగారు మరియు దైవభక్తి కలిగిన జీవితములు జీవించుటకు సమర్పించుకున్నారు. అనేకమంది రోగులు స్వస్థపరచబడ్డారు మరియు దయ్యములు పట్టినవారు విడుదల పొందారు. ఇది నాకు నూతన ఉత్సాహమును అనుగ్రహించినది, నేను 15 నుండి 20 మైళ్లు చెప్పులు లేకుండ నడుస్తు సువార్త కరపత్రికలను పంచుటకు ప్రారంభము చేశాను.



నేను పిచ్చివాడను అయ్యానని ఇతరులు అనుకున్నారు. అయితే నా తలిదండ్రులు నేను దైవభక్తి కలిగిన వ్యక్తినని గ్రహించారు.
అనుకూలమైన పరిస్థితులు లేకపోయినప్పటికి మరియు నా పరిచర్య ప్రారంభ సమయములో దేవుని పనిలో ఇతరుల నుండి ఆదరణ లేకపోయినప్పటికి, నేను పరిచర్యలో ఉండుటకు చాలా ఆసక్తితో ఉంటిని. అటువంటి పరిస్థితిని అనుసరించటము వలన దేవుడు నన్ను మరొక ఉన్నత స్థానమునకు తీసుకొని వెళ్లాడు అదేదనగా నా పరిచర్యను గురించి ముద్రించబడిన పుటలలో వ్రాయబడుట.

************

6వ పేజి తరువాయి భాగము.....

దేవుడు సంఘముగా కూడుకోవటమును ప్రేమిస్తాడు. సంఘమును ఎన్నుకొని దానిలోని ప్రతి పనిలో పాలుపంపులు పొందుకొనుము. అప్పుడు అడుగకుండానే దేవుని ఆశీర్వాదములను నీవు పొందుకుంటావు.

నేటి ప్రపంచములో, ప్రజలు సంఘముగా కూడుకొని ఆరాంధించుటకు మనస్సులేని వారుగా ఉన్నారు. కొన్నిసార్లు పేరుగాంచిన దేవుని సేవకులు కూడ సంఘముగా కూడుకోవడానికి ప్రజలను ప్రోత్సహించటము లేదు. మనము సంఘముగా కూడుకొని ఆయనను ఆరాధించాలని దేవుడు మనకు ఆజ్ఞాపించాడని మనము ఎరుగుదుము. అయితే ప్రసిద్ధి గాంచిన సువార్తికులు ఆదివారమున టివిలలో కార్యక్రమములను ప్రసారము చేయుదురు మరియు వారికి మరియు వారి పరిచర్యలకు అధికముగా సహకరించాలని ప్రకటించుదురు. సంఘమునకు మరియు ప్రజలకు మధ్య వంతెనలుగా ఉండవలసిన ఈ సువార్తికులు వారిని దారి తప్పించి ప్రజలలో విభజనలను తీసుకొని వచ్చుదురు! టివి కార్యక్రమములు వయస్సు ఐనవారికి మరియు రోగముతో ఉన్నటువంటి వారికి సహాయకరముగా ఉండవచ్చును ఏలయనగా వారు సంఘముగా కూడుకోలేరు కాబట్టి. వారు ఇంటి దగ్గరే ఉండి చూడవచ్చును అయితే ఇతరులు ఖచ్చితముగా సంఘంగా కూడుకోవలసిన అవసరత ఉన్నది. అయితే సువార్తికులు ఆరోగ్యముగా ఉన్నటువంటి ప్రజలు సంఘముగా ఖచ్చితముగా కూడుకొనునట్లు వారిని హెచ్చరించవలసినవారై యున్నారు.

## 5. యెహోషువ- నిర్ణయములను తీసుకొనుటలో ధృఢమైనవాడు

కఠిన పరిస్థితులలో, యెహోషువ చక్కని నిర్ణయములను తీసుకున్నాడు. మంచి నిర్ణయములను తీసుకొనేవారిని దేవుడు లేవనెత్తుతాడు. మనము నిర్ణయము తీసుకొనే విషయములో స్థిరముగా ఉండాలి మరియు దానిని అనుసరించవలసినవారమైయున్నాము. ఇశ్రాయేలు ప్రజలు దేవుడైన యెహోవాను మాత్రమే సేవించాలని చెప్పాడు అంతమాత్రమే కాకుండ తాను దానిని తన జీవితములో ఆచరించాడు,..... నేనును నా యింటివారును యెహోవాను సేవించెదము (యెహోషువ 24 : 15). మానసికముగా ధృఢముగా ఉంచి ధైర్యముతో నిర్ణయములను తీసుకొనేవారి కొరకు మరియు ఆయన కొరకు నిలువబడే వారికొరకు దేవుడు ఎదురుచూచుచున్నాడు.

అంతేకాకుండ, దేవుని ప్రత్యక్షతను పొందుకొను ప్రజలు ఇతరులను ప్రోత్సహించి ప్రభువును సేవించుటకు మార్గమును చూపేవారుగా ఉండాలి. ప్రజలు సిగ్గుపడకుండ మరియు పరిణామాలను గురించి ఆలోచించకుండ దేవుని పనిలో ముందుకు వెళ్లునట్లు సవాలుతో నడిపించాలి. నేటి పరిచర్యలు ఒక దర్శనము లేకుండ, పిలుపు లేకుండ, విశ్వాసము లేకుండ, హిత బోధ లేకుండ ఉన్నాయి. దీని కారణము చేత విశ్వాసులు అనగా రక్షణపొందని వారు కూడ ఎక్కువగుచున్నారు.

మనము దేవునిమీదనే ఆధారపడి జీవించాలి. మనము మన విశ్వాసములో మన చాలా స్పష్టముగా సత్యముగా ఉండవలయును. మా పరిచర్యలలో పాలుపంపులు పొందు కోవడానికి అనేకులు వచ్చినప్పుడు, మేము ద్రవ్య లాభములును గురించి ఆలోచించలేదు అయితే వారు వారి పాపములనుండి మారుమనస్సు పొందునట్లు చేశాము మరియు క్రీస్తు చెప్పిన విధముగా పరిశుద్ధ జీవితము జీవించునట్లు వారిని నడిపించాము. ఏలయనగా ప్రపంచము ప్రతిరోజు చెడు నుంచి అతిఘోర స్థితికి వెళ్లుచున్నది. ఈ దురలవాట్లనుండి ప్రజలను విడిపించుటకు యెహోషువ వలె మంచి మరియు స్థిరమైన నిర్ణయములను తీసుకొనవలసిన వారమై యున్నాము. మీ జీవితము పూర్తిగా రూపాంతరము చెందుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించును!

************

### కీర్తనలు 103 : 1-5

1. నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము. నా అంతరంగమునను న్న సమస్తమా, ఆయన పరిశుద్ధ నామమును సన్నుతించుము.
2. నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము
3. ఆయన నీ దోషములన్నిటిని క్షమించువాడు నీ సంకటములన్నిటిని కుదుర్చువాడు.
4. సమాధిలోనుండి నీ ప్రాణమును విమోచించుచున్నాడు కరుణాకటాక్షములను నీకు కిరీటముగా ఉంచుచున్నాడు
5. పక్షిరాజు యౌవనమువలె నీ యౌవనము క్రొత్తదగుచుండునట్లు మేలుతో నీ హృదయమును తృప్తిపరచుచున్నాడు.

### మీ సెల్‌ఫోన్ వర్తమానములు.

మా స్నేహితుల నుండి మా సెల్‌ఫోన్లనుండి ప్రతిరోజు బైబిల్ వచనములు మరియు విస్తారమైన చిత్రాలు మేము పొందుకొనుచున్నాము. వాస్తవమునకు, మేము వాటన్నిటి ద్వారా వెళ్లలేని పరిస్థితులలో ఉన్నాము. మా సెల్‌ఫోన్‌లలో నుండి వాటిని తీసివేయడము తప్ప మరొక మార్గము లేదు. కాబట్టి మేము ప్రేమతో మరియు దీనమనస్సుతో మీకు విన్నవించుకొనునది ఏమనగా బైబిల్ వచనములను, సాధారణ వర్తమానములను మరియు మా సెల్‌ఫోన్‌లకు చిత్రాలను పంపించడము ఆపివేయండి. అయితే మీరు మీ ప్రార్థన విన్నపములను మరియు ప్రత్యేక వర్తమానములను ఎల్లప్పుడు పంపించవలసినదిగా మనవి చేయుచున్నాము. మీరు అర్థము చేసుకున్నందుకు మీకు వందనములు!

**PR. S. SAM SELVA RAJ.**

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/21-23 WPP.No.TN/PMG(CCR)/WPP-217/21-23

# WANTED
## OFFICE STAFF

Echo of His Call requires experienced and dedicated typists and computer operators.

Contact : ECHO OF HIS CALL
Cell : 98412 71858
E.mail : sam@echoofhiscall.org

## OUR BANK DETAILS:

### 1. Bank : State Bank of India

Branch : Triplicane, Chennai-5
Name : S. Sam Selva Raj
A/C No. : 1023 2934 679
IFSC : SBIN 00 00 249
SWIFT CODE : SBI NIN BB 455

### 2. Bank : ICICI Bank

Branch : Anna Salai, Chennai-6
Name : Echo of His Call
A/C No. : 6038 0502 2319
IFSC : ICIC 000 6038

### 3. Bank : State Bank of India

(This Account is for Tax Exemption for Indians only )

Branch : Triplicane, Chennai-5
Name : Echo of His Call Educational Trust
A/C No. : 1023 2923 805
IFSC : SBIN 00 00 249

Google Pay: 98410 71858
PayPal : SAM SELVA RAJ
*****
E.mail : sam@echoofhiscall.org

# ప్రతిధ్వనించు పిలుపు

16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-** **జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/21-23
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/21-23
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"
on 6th SEPTEMBER, 2022
If un-delivered please return to:
ECHO OF HIS CALL (TELUGU)
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by S. Sam Selva Raj from New No. 8 & 10, Old No. 18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by him at Echo of His Call Printers, New No. 8 & 10, Old No. 18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: S. Sam Selva Raj.